


సోమవారం | 19 | జనవరి | 2026 ◆ పేజీలు : 3

# సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఆదివారం సిపిఐ శతాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి మాట్లాడుతూ పేదల హక్కుల పోరాటాల్లో ప్రాణాలు కోల్పోతామే కానీ ఎర్ర జెండా వదలమని ప్రకటించిన కామ్రేడ్లకు వందనం రైతులు, రైతు కూలీలు,హరిజనులు, గిరిజనులు కోసం కమ్యూనిస్టులు పోరాడారు.దున్నే వాడిదే భూమి అని కమ్యూనిస్టులు పిలుపునిస్తే దానిని అమల్లోకి తెచ్చింది ఇందిరాగాంధీ, పీవీ నరసింహారావు,బూర్గుల రామకృష్ణారావు.రైతులు ధర నిర్ణయించలేనప్పుడు కనీస మద్దతు ధర కోసం కమ్యూనిస్టులు పోరాడారు.4 వేల అమర వీరుల త్యాగాలతో హైదరాబాద్ రాష్ట్రం నిజాం నుంచి విముక్తి అయింది.పుచ్చలపల్లి సుందరయ్య, చంద్ర రాజేశ్వరరావు, నల్లమల గిరిప్రసాద్, శేషగిరి రావు

మిగతా 2 లో...





# విద్య, వైద్య రంగాలకు... అత్యంత ప్రాధాన్యం




సీఎం రేవంత్ రెడ్డి

- నర్సింగ్ కళాశాలలో జపనీస్, జర్మన్ భాషలు నేర్పేందుకు చర్యలు
- 108 కోట్ల 60 లక్షలతో నిర్మించే జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాలకు శంకుస్థాపన
- 162 కోట్ల 54 లక్షలతో మున్నేరు నుండి పాలేరు లింక్ కెనాల్ నిర్మాణ పనులకు శంకుస్థాపన
- 45 కోట్ల 50 లక్షలతో కూసుమంచి 100 పడకల ఆసుపత్రి భవన నిర్మాణానికి శంకుస్థాపన
- 25 కోట్లతో నిర్మించిన ప్రభుత్వ నర్సింగ్ కళాశాలకు ప్రారంభోత్సవం
- 19 కోట్ల 90 లక్షల 50 వేలతో నిర్మించిన వ్యవసాయ మార్కెట్ యార్డ్ ప్రారంభోత్సవం
- ఏదులాపురం మున్సిపాలిటీ ప్రాంతంలో పర్యటించి పలు అభివృద్ధి పనులకు శంకుస్థాపన,ప్రారంభోత్సవాలు చేసిన సీఎం రేవంత్ రెడ్డి

**ఖమ్మం ప్రతినిధి, ప్రజాజ్యోతి:** విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యత కల్పిస్తున్నట్లు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు.ఆదివారం ఖమ్మం జిల్లాలో సీఎం రేవంత్ రెడ్డి,డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, జిల్లా ఇంచార్జి మంత్రి వర్యులు వాకాటి శ్రీహరి,నీటి పారుదల శాఖ మంత్రివర్యులు ఉత్తమ్ కుమార్ రెడ్డి, రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి వర్యులు పొంగులేటి శ్రీనివాస రెడ్డి,వ్యవసాయ శాఖ మంత్రివర్యులు తుమ్మల నాగేశ్వరరావు లతో కలిసి పర్యటించారు. జిల్లా పర్యటనకు విచ్చేసిన ముఖ్యమంత్రికి కలెక్టర్ అనుదీప్ దురిశెట్టి, ఖమ్మం పోలీస్ కమీషనర్ సునీల్ దత్ ఘన స్వాగతం పలికారు.పాలేరు నియోజకవర్గ పరిధి ఏదులాపురం మునిసిపాలిటీ పరిధిలో 108 కోట్ల 60 లక్షల రూపాయల వ్యయంతో చేపట్టిన జేఎన్టీయూ ఇంజనీరింగ్ కళాశాల నూతన భవనాలకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేసి భూమి పూజ నిర్వహించారు.కూసుమంచిలో 5 ఎకరాల విస్తీర్ణంలో 45 కోట్లతో నిర్మించనున్న 100 పడకల ఆసుపత్రి నిర్మాణానికి, 162కోట్ల 54 లక్షలతో మున్నేరు పాలేరు లింక్ కేనాల్ నిర్మాణ పనులకు సీఎం రేవంత్ రెడ్డి శంకుస్థాపన చేశారు.అలాగే 25 కోట్ల రూపాయలతో 5 ఎకరాల విస్తీర్ణంలో నూతనంగా నిర్మించిన నర్సింగ్ కళాశాలను,మద్దులపల్లిలో 23 ఎకరాల విస్తీర్ణంలో దాదాపు 20 కోట్ల రూపాయలతో నిర్మించిన మార్కెట్ యార్డును ప్రారంభించారు. అనంతరం నర్సింగ్ కళాశాలలో విద్యార్థులతో సీఎం రేవంత్ రెడ్డి విద్యార్థినులకు నర్సింగ్ కళాశాల నూతన భవన ప్రారంభోత్సవ శుభాకాంక్షలు తెలిపారు. విద్య, వైద్యం ప్రజా ప్రభుత్వానికి అత్యంత ప్రాధాన్యమని అన్నారు. పేద ప్రజలకు నాణ్యమైన విద్య, నాణ్యమైన వైద్యం అందించేందుకు

మిగతా 2 లో...

# చరిత్ర లేని వారు దేశభక్తులా..

- -ప్రజల కోసం మరో వందేళ్లు పోరాటానికి సిద్ధం
- -ట్రంప్ తీరును ఎర్ర జెండా అడ్డుకుంటుంది.
- -అమెరికాను ప్రశ్నించే శక్తిని మోడీ కోల్పోయారు
- -సిపిఐ శతాబ్ది ఉత్సవ సభలో డి.రాజా




**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** చరిత్ర లేని వారు దేశభక్తులుగా చెప్పుకునేందుకు తాపత్రయ పడుతున్నారని సిపిఐ జాతీయ కార్యదర్శి డి. రాజా ఆరోపించారు. వందేళ్లుగా ప్రజల పక్షాన పోరాడుతున్నామని భారతదేశంలో కమ్యూనిస్టు పార్టీ ఏర్పాటు అత్యంత కీలక ఘట్టమని ఈ దేశంలో సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిన ఏకైక పార్టీ సిపిఐ మాత్రమేనన్నారు. భారత కమ్యూనిస్టు పార్టీ శత వసంతాల ముగింపు సభ సందర్భంగా ఖమ్మం ఎస్ఆర్అండ్బిజిఎన్ఆర్ డిగ్రీ కళాశాల మైదానంలో లక్షలాది మందితో భారీ బహిరంగ సభ జరిగింది. వివిధ ప్రాంతాల నుంచి తరలి వచ్చిన పార్టీ కార్యకర్తలతో బహిరంగ సభా స్థలి కిటకిటలాడింది. తెలంగాణ రాష్ట్ర సిపిఐ కార్యదర్శి కూనంనేని సాంబశివరావు అధ్యక్షతన జరిగిన సమావేశంలో

మిగతా 2 లో...

# జర్నలిస్టులకు ఇంటి జాగాలు ప్రకటించాలి

◆ సీ.ఎం రేవంత్ రెడ్డిని కోరిన టి.డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా అధ్యక్షులు



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం నగరంలో నిర్వహించిన, సీ.పీ.ఐ శతాబ్ది ఉత్సవాల సభకు విచ్చేసిన సందర్భంగా, తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి ని, తెలంగాణ వర్కింగ్ జర్నలిస్ట్స్ ఫెడరేషన్ (టి.డబ్ల్యూ.జె.ఎఫ్ హెచ్ – 2843) ఖమ్మం జిల్లా అధ్యక్షుడు సంతోష్ చక్రవర్తి, వారి బృందం కలిసి వినతి పత్రం సమర్పించారు. సర్దార్ పటేల్ స్టేడియం మైదానంలో, రెండవ గేటు సమీపంలో ముఖ్యమంత్రి సభకు హాజరవుతున్న సమయంలో ఈ భేటీ జరిగింది. ఈ సందర్భంగా సంతోష్ చక్రవర్తి మాట్లాడుతూ, గత మూడు దశాబ్దాలుగా జర్నలిస్టులు ఇంటి స్థలాల కోసం ఎదురు చూస్తున్నారని, గత ప్రభుత్వాలు ఇచ్చిన హామీలు ఇప్పటికీ అమలుకాలేదని ముఖ్యమంత్రి దృష్టికి తీసుకెళ్లారు.ఇప్పటికైనా స్పష్టమైన ప్రకటన చేసి జర్నలిస్టుల గూడు సమస్యకు

మిగతా 2 లో...

## సీపీఐ శతాబ్ది ఉత్సవాల్లో సీఎం రేవంత్ రెడ్డి ప్రసంగం

(మొదటి పేజీ తరువాయి...)

వంటి వారెందరో నాడు పోరాడారు.బీజేపీ అంటే బ్రిటిష్ జనతా పార్టీ కాంగ్రెస్ కమ్యూనిస్టులు కలిసి ఉపాధి హామీ పథకం తెస్తే బీజేపీ ప్రభుత్వం దానిని రద్దు చేసింది.ఉపాధి హామీ రద్దుతో అగ్గువకో సగ్గువకో అదానీ అంబానీలకు కూలీలు దొరికే పరిస్థితి బ్రిటీషర్లకు వ్యతిరేఖంగా నాడు పోరాటం చేశాం పేదల హక్కులు కొల్లగొట్టడానికి,రాజ్యాంగం మార్చడానికి 400 సీట్లు ఇవ్వాలని బీజేపీ నాయకులు కోరారు.రాజ్యాంగాన్ని చెర పట్టడానికి బీజేపీ ప్రయత్నిస్తోంది.పేదల ఓటు హక్కు రద్దు చేసేందుకు ఎస్ ఐ ఆర్ తీసుకువచ్చారు.రాజ్యాంగ సభ సమయంలోనూ గోల్వాల్కర్ వారసులు పేదలకు ఓటు హక్కు లేకుండా చేసేందుకు ప్రయత్నించారు.మూల వాసులు ఎక్కడ నుంచి ఆధారాలు తెస్తారు.ఓటు హక్కు లేకపోతే రేషన్ కార్డు,ఇల్లు, పింఛన్ పోతుంది.కాంగ్రెస్,కమ్యూనిస్ట్ తేడా లేకుండా మోదీకి వ్యతిరేకంగా దండు కట్టాలి.కమ్యూనిస్టులు పేదల కోసం కొట్లాడతారు.నేటి ఈ ప్రభుత్వంలో మీ శ్రమ ఉంది.నరేంద్ర మోదీ, అమిత్ షా కలిసి వచ్చినా బీజేపీ ఒక్క సీటు లేదు.తులసీ వనంలో గంజాయి మొక్కకు చోటు లేదు.ఖమ్మం జిల్లాలో బీజేపీకి చోటు లేదు.ఖమ్మం జిల్లాలో బీజేపీకి సర్పంచులు కూడా లేరు అన్నారు.

## జర్నలిస్టులకు ఇంటి జాగాలు ప్రకటించాలి

(మొదటి పేజీ తరువాయి...)

శాశ్వత పరిష్కారం చూపాలని, కోరారు. జర్నలిస్టుల వృత్తి భద్రతకు, కుటుంబ స్థిరత్వానికి ఇంటి జాగాలు అత్యవసరమని వినతి పత్రంలో పేర్కొన్నారు. సభకు హాజరవుతున్న తరుణంలో సమయాభావం కారణంగా ముఖ్యమంత్రి ఈ అంశాన్ని సూచన ప్రాయంగా స్వీకరించినట్లు, ఫోటోలకు కూడా సమయం లేదని సౌమ్యంగా తెలియజేశారని,టి.డబ్ల్యూ.జె.ఎఫ్ జిల్లా అధ్యక్షుడు తెలిపారు. ఈ కార్యక్రమంలో టిడబ్ల్యూజెఎఫ్, (టీ.బీ.జే.ఏ) జిల్లా అధ్యక్షులు వందనపు సామ్రాట్ గుప్తా, టౌన్ ఎలక్ట్రానిక్ మీడియా అధ్యక్షుడు ఎలుగోటి వెంకట్ ,సహాయ కార్యదర్శి కుంభం రవికుమార్ మరియు ఫెడరేషన్ సభ్యులు పాల్గొన్నారు.

# విద్య, వైద్య రంగాలకు అత్యంత ప్రాధాన్యం





(మొదటి పేజీ తరువాయి...)

ప్రభుత్వం అనేక చర్యలు తీసుకుంటుందని అన్నారు.సమాజంలో వైద్య రంగానికి అత్యంత విలువ ఉందని,ఆపద సమయంలో ప్రజలు నమ్మకంతో ఆసుపత్రులకు వస్తారని, విధుల నిర్వహణలో చిన్న నిర్లక్ష్యం చూపిన ప్రాణ నష్టం,ఒక కుటుంబం జీవనాధారం కోల్పోయే ప్రమాదం ఉంటుందని,కాబట్టి విధి నిర్వహణలో వ్యక్తిగతంగా ఉన్న ఇబ్బందులు, సమస్యలను పక్కన పెట్టాలని అన్నారు.విధుల నిర్వహణలో బాధ్యతతో నర్సులు పని చేయాలని అన్నారు. గ్రామీణ ప్రాంతాల్లోనే కాకుండా విదేశాలలో కూడా బీఎస్సి నర్సింగ్ చదివిన విద్యార్థులకు మంచి డిమాండ్ ఉందని అన్నారు.గతంలో ఇంజనీరింగ్ చదివిన వారికి విదేశాలలో ఎక్కువ అవకాశాలు దక్కాయని, నేడు పరిస్థితులు పూర్తిగా మారిపోయాయని వైద్య రంగంలో అనేక ఉపాధి అవకాశాలు విదేశాలలో ఉన్నట్లు సీఎం రేవంత్ తెలిపారు.జపాన్, జర్మనీ, దక్షిణ కొరియా పర్యటనలో అక్కడ లక్షలాదిగా నర్సుల కొరత ఉన్నట్లు గుర్తించామని అన్నారు. జపాన్ లో ఏజింగ్ సమస్య వల్ల అక్కడి ప్రజలు తీవ్ర ఇబ్బందులు ఎదుర్కొంటున్నారని, మన నర్సింగ్ విద్యార్థులకు అక్కడ సాఫ్ట్వేర్ ఇంజనీర్ కంటే ఎక్కువ జీతభత్యాలతో ఉపాధి అవకాశాలు ఉన్నాయని ముఖ్యమంత్రి అన్నారు.మన విద్యార్థులకు అక్కడి భాష, సంస్కృతి నేర్పేందుకు చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు.నర్సింగ్ కళాశాలలో జపనీస్,జర్మన్ భాషలు నేర్పేందుకు అవసరమైన చర్యలు చేపట్టామని అన్నారు. జపాన్, జర్మనీ ప్రభుత్వాలతో తెలంగాణ ప్రభుత్వం అవసరమైన ఒప్పందాలు చేసుకున్నట్లు సీఎం తెలిపారు.నర్సింగ్ విద్యార్థులు బాగా చదువుకొని భవిష్యత్తులో పేద ప్రజలకు మెరుగైన వైద్య సేవలు అందిస్తూ ఆదర్శవంతంగా విధులు నిర్వహించాలని, నర్సింగ్ విద్యార్థినులకు అవసరమైన అన్ని సౌకర్యాలు కల్పించనున్నట్లు సీఎం తెలిపారు.డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం ఏర్పడిన తర్వాత నిధులు మంజూరు చేసి నర్సింగ్ కళాశాల నిర్మించామని, ఇక్కడ చదివే విద్యార్థినులను దృష్టిలో పెట్టుకుని అవసరమైన అన్ని మౌళిక వసతులను కల్పించడం జరిగిందని అన్నారు.రెవెన్యూ హౌసింగ్ శాఖ మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మాట్లాడుతూ ప్రజా ప్రభుత్వం వచ్చిన తర్వాత నర్సింగ్ కళాశాలతో పాటు హాస్టల్ భవనాలను అధునాతన సాంకేతికతను వినియోగిస్తూ మంచి సదుపాయాలతో నిర్మించడం జరిగిందని , దీనికి సహకరించిన ముఖ్యమంత్రి,డిప్యూటీ సీఎం లకు మంత్రి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.నర్సింగ్ విద్యార్థినులు మాట్లాడుతూ మంచి నర్సింగ్ కళాశాల భవనం అందించినందుకు ప్రభుత్వానికి ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. ప్రభుత్వం అందించిన సదుపాయాలను వినియోగించు కుంటూ భవిష్యత్తులో వైద్య రంగంలో రోగులకు మంచి సేవ చేస్తామని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎంపీ లు రామసహాయం రఘురాం రెడ్డి,మల్లు రవి, ఎమ్మెల్యేలు రాందాస్ నాయక్, మట్టా రాగమయి, కోరం కనకయ్య,పాయం వెంకటేశ్వర్లు,తెల్లం వెంకట్రావు,కార్పొరేషన్ చైర్మన్లు రాయల నాగేశ్వర రావు, మువ్వా విజయ్ బాబు, నాయుడు సత్యనారాయణ, ఖమ్మం నగర మేయర్ పునుకొల్లు నీరజ,అదనపు కలెక్టర్లు డా. పి. శ్రీజ, పి. శ్రీనివాస రెడ్డి, ఖమ్మం మునిసిపల్ కార్పొరేషన్ కమీషనర్ అభిషేక్ అగస్త్య, కల్లూరు సబ్ కలెక్టర్ అజయ్ యాదవ్, జిల్లా అటవీ అధికారి సిద్దార్థ్ విక్రమ్ సింగ్,మద్దులపల్లి మార్కెట్ కమిటీ చైర్మన్ హరినాధ బాబు, నర్సింగ్ కళాశాల ప్రిన్సిపాల్, వివిధ శాఖల జిల్లా అధికారులు, ప్రజా ప్రతినిధులు, తదితరులు పాల్గొన్నారు.

## చరిత్ర లేని వారు దేశభక్తులా...

(మొదటి పేజీ తరువాయి...)

రాజా మాట్లాడుతూ వందేళ్ల త్యాగాలతోనే గడిచిపోయిందని అనేక మంది తమ త్యాగాలతో ఈ నేలను పునితం చేశారన్నారు. 1925 డిసెంబర్ 26న కాన్పూర్లో సిపిఐ ఆవిర్భావించిందని అంతకు ముందు 1985లో కాంగ్రెస్ పార్టీ ఆవిర్భావం జరిగిందన్నారు. ఈ దేశంలో కాంగ్రెస్, కమ్యూనిస్టులకు మాత్రమే ఒక రాజకీయ చరిత్ర ఉందని వందేళ్ల చరిత్ర అని చెప్పుకుంటున్న ఆర్ఎస్ఎస్కు అసలు చరిత్ర లేదన్నారు. దేశ స్వాతంత్ర్యంలోనూ ఆ తర్వాత ఆర్ఎస్ఎస్ పాత్ర ఏమిటని రాజా ప్రశ్నించారు. కాంగ్రెస్ పార్టీ కంటే ముందే సిపిఐ సంపూర్ణ స్వాతంత్ర్యానికి పిలుపునిచ్చిందని ఆయన తెలిపారు. దేశ చరిత్రలో అత్యంత కీలక ఘట్టమని రాజా అభివర్ణించారు. స్వాతంత్ర్య అనంతరం అనేక పరిణామాలలో కమ్యూనిస్టు పార్టీ అత్యంత కీలక భూమిక పోషించిందన్నారు. అమెరికా అధ్యక్షుడు ట్రంప్ నియంతగా వ్యవహరించాలని ప్రయత్నిస్తున్నాడని మరో హిట్లర్ కావాలనుకుంటున్నాడని ట్రంప్ను ఎర్ర జెండాలు ఎదుర్కొంటాయని రాజా స్పష్టం చేశారు.సామ్రాజ్య వాద ధోరణితో ట్రంప్ వ్యవహరిస్తున్నాడని ఆయన ఆరోపించారు.మెక్సికో,కొలంబియాక్యూబా వంటి దేశాలకు బెదిరింపులు చేయడం అనుచితమన్నారు. రష్యా,



ఉక్రేన్ యుద్ధాన్ని సాకుగా చేసుకుని బెదిరింపులకు పాల్పడుతున్నాడని ఆధిపత్య ధోరణిని ప్రదర్శిస్తున్న ట్రంప్ను ప్రశ్నించే శక్తి భారత ప్రధాని మోడీకి లేదన్నారు. భారత్ రష్యా నుంచి చమురు కొనుగోళ్లు చేస్తుందని దీనిని నిలిపివేయాలంటూ అమెరికా ఒత్తిడి తీసుకు రావడం శోచనీయమన్నారు. పాలస్తీనా అంశాన్ని ప్రస్థావిస్తూ పాలస్తీనా స్వతంత్ర దేశంగా ఉండే హక్కు ఉందన్నారు. ఐక్యరాజ్యసమితి మద్దతు ఉన్న ద్విరాష్ట్ర పరిష్కారానికి సిపిఐ కట్టుబడి ఉందని ఆయన స్పష్టం చేశారు.భారతదేశంలో మతోన్మాద శక్తులు విజృంభిస్తున్నాయని సంపద కొద్ది మంది చేతుల్లో కేంద్రీకృతమవుతుందని ఇది దేశ భవిష్యత్తుకు మరింత ప్రమాదకరమన్నారు. ఫాసిస్టు శక్తులను ఎదుర్కొనేందుకు అన్ని లౌకిక శక్తులు ఏకం కావాలని ఆయన పిలుపునిచ్చారు. బలమైన ఉద్యమ నిర్మాణాల ద్వారా మతోన్మాద శక్తులను అడ్డుకుంటామని రాజా ధీమా వ్యక్తం చేశారు. వందేళ్ల కమ్యూనిస్టు ఉద్యమాన్ని ప్రతిభింభిస్తూ జరిగిన భారీ బహిరంగ సభ నూతన ఉత్తేజాన్ని ఇస్తుందన్నారు. ఈ సభలో తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి ఎ.రేవంత్రెడ్డి, ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టివిక్రమార్క, వ్యవసాయ శాఖ మంత్రి తుమ్మల నాగేశ్వర రావు,వాకాటి శ్రీహరి,సిపిఐ జాతీయ కార్యదర్శి వర్గ సభ్యులు అమర్జిత్ కౌర్,గిరి శర్మ,అనిరాజా, ప్రకాష్ బాబు, సందోష్ బాబు, పల్లా వెంకటరెడ్డి, బినయ్ విశ్వం,రామకృష్ణ పాండా,కె.రామకృష్ణ, కుల్దేవ్,జాతీయ కంట్రోల్ కమిషన్ చైర్మన్ కె.నారాయణ, సిపిఐ సీనియర్ నాయకులు పువ్వాడ నాగేశ్వరరావు, మీడియా అకాడమీ చైర్మన్ కె. శ్రీనివాసరెడ్డి, సిపిఐ రాష్ట్ర సహాయ కార్యదర్శులు తకెళ్లపల్లి శ్రీనివాసరావు, ఈటి నర్సింహ,సిపిఐ జాతీయ సమితి సభ్యులు బాగం హేమంతరావు,ఎస్కో సాబీర్ పాషా,వనజా,నాగేశ్వరరావు,సత్యనారాయణ,ఎంఎల్సి ఎన్.సత్యం,ప్రముఖ సినీ నేపథ్య గాయకుడు వందేమాతరం శ్రీనివాస్, రాష్ట్ర ప్రభుత్వ సలహాదారు నరేందర్రెడ్డి తదితరులు పాల్గొన్నారు.


## సీఎం రేవంత్ రెడ్డి ని కలిసిన మండల నాయకులు

**నేలకొండపల్లి, జనవరి 18 ప్రజా జ్యోతి :** రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ని మద్దులపల్లి మార్కెట్ వద్ద నేలకొండపల్లి మండల నాయకులు కలిశారు. హెలిప్యాడ్ వద్ద స్వాగతం పలికారు. మంత్రి పొంగులేటి శ్రీనివాసరెడ్డి ఆధ్వర్యంలో సీఎం ని కలిసి పుష్పగుచ్చం అందించారు. ఘనంగా శాలువతో సన్మానించారు. ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటి చైర్మన్ వెన్నపూసల సీతారాములు, మాజీ చైర్మన్ శాఖమూరి రమేష్, యూత్ కాంగ్రెస్ రాష్ట్ర కార్యదర్శి జెర్రిపోతుల అంజిని, సేవాదళ్ పాలేరు నియోజకవర్గ కన్వీనర్ బచ్చలకూరి నాగరాజు, కోడాలి గోవిందరావు, పాకనాటి కన్నారెడ్డి, ధీరావత్ రాధాకృష్ణమూర్తి, పెద్దపాక సైదులు, కడియాల నరేష్, మరికంటి రమేష్, సర్పంచ్ లు బోయిన వేణు, కుక్కల నరేష్, కట్టెకోల నాగార్జున్ తదితరులు పాల్గొన్నారు..



## ట్రాన్స్ జెండర్లకు వంద శాతం సబ్సిడీతో పునరావాస పథకము కొరకు దరఖాస్తుల ఆహ్వానం

**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** ఖమ్మం జిల్లాలోని ట్రాన్స్ జెండర్ల ఆర్థిక పునరావాసం కోసం వంద శాతం సబ్సిడీతో కూడిన స్వయం ఉపాధి పథకానికి దరఖాస్తులు ఆహ్వానిస్తున్నట్లు జిల్లా సంక్షేమ అధికారి డాక్టర్ వి విజేత ఒక ప్రకటనలో తెలిపారు ఈ పథకం కింద అర్హులైన 8 మంది ట్రాంజెండర్లకు ఒక్కొక్కరికి 75 వేల రూపాయలు చొప్పున ఆర్థిక సాయం అందజేస్తారని 18 నుండి 55 ఏళ్ల మధ్య వయస్సు ఉండి జిల్లా కలెక్టర్ ద్వారా జారీ చేసిన గుర్తింపు కార్డు కలిగి ఉంటే ఈ పథకానికి అర్హులని తెలిపినారు.ఆదాయం గ్రామీణ ప్రాంతాల్లో 1,50,000 పట్టణ ప్రాంతంలో 2,00,000 లోపు ఉండాలని ఆసక్తి గలవారు జిల్లా సంక్షేమ అధికారి కార్యాలయంలో లభించు దరఖాస్తు ఫారం పొంది.అవసరమైన పత్రాలతో జనవరి 25వ తారీకు లోపు కలెక్టరేట్లోని జిల్లా సంక్షేమ కార్యాలయం రూమ్ నెంబర్ ఎస్31 వివి పాలెం నందు సమర్పించాలని సూచించారు గత ఐదేళ్లలో ఎలాంటి ప్రభుత్వ సబ్సిడీ పొందని అభ్యర్థులు సంబంధిత పనిలో అనుభవం ఉంటే ప్రాధాన్యం ఉంటుందని పేర్కొన్నారు.



# ఖమ్మం జిల్లాలో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు





**ఖమ్మం ప్రతినిధి ప్రజాజ్యోతి** తెలుగు దేశం పార్టీ వ్యవస్థాపకులు ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రివ ర్యులు నందమూరి తారక రామారావు 30 వర్ధంతి సందర్భంగా ఖమ్మం తెలుగుదేశంపార్టీ జిల్లా కార్యాలయంలో ఉన్న వారి విగ్రహానికి పూలమాలవేసి నివాళులర్పించి, అనంతరం ర్యాలీగా ఎన్టీఆర్ సర్కిల్లో గల ఎన్టీఆర్ విగ్రహానికి ఘన నివాళులర్పించడం జరిగింది, ఈ కార్యక్రమం ఖమ్మం పార్లమెంట్ కన్వీనర్ డాక్టర్ వాసిరెడ్డి రామనాథం, తెలంగాణ రాష్ట్ర నాయకులు ఖమ్మం ఇన్చార్జి కూరపాటి వెంకటేశ్వర్లు, హడ్ హాక్ కమిటీ సభ్యులు కేతినేని హరీష్ వడ్డేం విజయ్, ల ఆధ్వర్యంలో నిర్వహించారు, అనంతరం మీడియాతో మాట్లాడుతూ..ఖమ్మం పార్లమెంటు పరిధిలో వివిధ మండలాల్లో వివిధ గ్రామాల్లో పలుచోట్ల ఘనంగా అన్నదాన కార్యక్రమాలు నిర్వహించిన టిడిపి శ్రేణులకు కృతజ్ఞతలు తెలిపారు,అలాగే సినీ నట సర్వభౌముడు బడుగు బలహీన వర్గాల అభ్యున్నతకు కృషిచేసిన అపర భగీరథుడు 9 నెలల కాలంలోనే అధికారాన్ని చేజిక్కించుకొని అప్పటినుండి మొదలు అనేక సంక్షేమ పథకాలు ప్రజలకు అందించి సుపరిపాలన సాగించిన వారు ప్రపంచ దేశాలకు తెలుగు రాష్ట్రాలను తెలుగును పరిచయం చేసిన మహానుభావుడని రాష్ట్రాలకు చేసిన సేవలను కొనియాడారు. అనంతరం నాయకులు ఖమ్మం నగరంలోని వివిధ డివిజన్ లలో ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమాలకు వెళ్లి నివాళులర్పించి మాట్లాడారు.ఈ కార్యక్రమంలో ఖమ్మం జిల్లా నాయకులు గుత్తా సీతయ్య వనమా వాసు, కొండబాల కరుణాకర్, మల్లెంపాటి అప్పారావు, ప్యారిస్ వెంకన్న, వాసిరెడ్డి భాస్కరరావు, మంద వెంకట నారాయణ, కూచిపూడి జై, కన్నెటీ పృధ్వీ, గుండపిన్ని నాగేశ్వరరావు, పెనుగొండ ఉపేందర్, నల్లమల శ్రీనివాస్, నున్నా నవీన్, చుండూరు రాజేశ్వరి, మంద పల్లి రజిని, పాలడుగు కృష్ణ ప్రసాద్, నాగార్జున శ్రీను, తాడిశెట్టి స్వాతి, మేకల సత్యవతి కామ అనిత, మంగమ్మ, లావణ్య, ఝాన్సీ, సంపత్, కార్యకర్తలు అభిమానులు పాల్గొన్నారు.

# ప్రాణాంతక వైద్యానికి ఉచిత పరీక్షలు అభినందనీయం..

- **వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్..**
- **ఉచిత జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు అనూహ్య స్పందన**
- **ఉచిత పరీక్షలకు 300 మంది హాజరు..**



ఖరీదైన వైద్య పరీక్షలు వైరా నియోజక వర్గ ప్రజలకు ఉచితంగా అందుబాటులోకి తీసుకొని రావటం ఎంతో అభినందనీయమని, కొల్లి ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరిని వైరా ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ అభినందించారు..వైరాలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలో కొల్లి ఫౌండేషన్,టీం విమలాకర్ ఫౌండేషన్ ఆధ్వర్యంలో కిమ్స్ సన్ షైన్ హాస్పిటల్ హైదరాబాద్ వారి సహకారంతో నిర్వహించిన జీర్ణ వ్యవస్థ క్యాన్సర్ స్క్రీనింగ్ పరీక్షలకు ఆదివారం అనూహ్యస్పందన లభించింది.. 300 మంది ప్రజలు ఈ ఉచిత పరీక్షలను సద్వినియోగం చేసుకున్నారు..వైరా పరిసర ప్రాంతాల నుండి ప్రజలు ఉచిత పరీక్షలకు అత్యధిక సంఖ్యలో హాజరయ్యారు.. వైరా ఎమ్మెల్యే మాలోత్ రాందాస్ నాయక్ ఈ కార్యక్రమాన్ని ప్రారంభించి నిర్వాహకులు టీం విమలాకర్, ఫౌండేషన్ కొల్లి పౌండేషన్ వారిని అభినందించారు.. అంతేకాకుండా వైరా ఎమ్మెల్యే తాను సైతం పరీక్షలు చేయించుకున్నారు.. కార్పొరేట్ వైద్య పరీక్షలు గ్రామీణ ప్రాంతాల్లో నిర్వహించటం.. పేద ప్రజల ఆరోగ్యంపై ఆ ఫౌండేషన్ లకు వున్నా అపారమైన ప్రేమ అభిమానాలకు తార్కానంగా నిలుస్తుందని ఆయన ప్రశంసించారు.. ఎంతో వ్యయ ప్రయాసలతో కూడిన ఈ కార్యక్రమం నిర్వహణ భారంగా భావించకుండా.. ఎంతో అంకితభావంతో కృషి చేయడం పట్ల సమాజ సేవ పై వారికున్న చిత్తశుద్ధిని చాటి చెప్పిందన్నారు.. ఈ ఉచిత వైద్య శిబిరంలో జీర్ణ వ్యవస్థకు సంబంధించి అల్ట్రా సౌండ్ అబ్డోమెన్ యు జి ఐ ఎండోస్కోపీ, లివర్ ఫంక్షన్ టెస్ట్, ప్రోక్టోస్కోపి, ఫైబ్రో స్కాన్,2డి ఎకో,సి బి పి, సీరమ్ క్రియాటినిన్, ఆర్ బి ఎస్,లిపిడ్ ప్రొఫైల్ హెచ్ బి ఎస్ ఏ జి హెచ్ సి వి టెస్టులను ఉచితంగా చేయటం జరిగింది.. . ఉదయం 7:30 గంటల నుండి 11:00 వరకు రిజిస్ట్రేషన్ ప్రక్రియ కొనసాగింది. ఈ సందర్భంగా కొన్ని ఫౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి మాట్లాడుతూ.. పోటీ ప్రపంచంలో ప్రస్తుతం వైద్యం పేదవారికి అందని ద్రాక్షగా మిగిలిందని.. పేద మధ్యతరగతి వర్గాల ప్రజల ఆరోగ్యాలను దృష్టిలో పెట్టుకుని ముందు జాగ్రత్త చర్యలుగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నట్లు ఆమె తెలిపారు.. ఇటువంటి ఉచిత వైద్య శిబిరాలను ప్రజలు సద్వినియోగం చేసుకొని ఆరోగ్యవంతమైన జీవనం కొనసాగించాలని ఆమె ఆకాంక్షించారు....ఈ కార్యక్రమంలో కొల్లి పౌండేషన్ చైర్మన్ కొల్లి కల్పనా చౌదరి, డాక్టర్ విమలాకర్ రెడ్డి, డాక్టర్ గౌరంగ్ ప్రాఫ్, డాక్టర్ రాజు ముషమ్, డాక్టర్ పవన్ కుమార్, డాక్టర్ జయంత్, డాక్టర్ అనురాగ్, డాక్టర్ గోపాల్, తేజ, గిరి, రాజేష్, సందీప్, లోహిత్ లతో పాటు తెలంగాణ రాష్ట్ర మార్కుపేడ్ మాజీ వైస్ చైర్మన్ బొర్రా రాజశేఖర్, టీపీసీసీ ప్రధాన కార్యదర్శి కట్ల రంగారావు, వైరా కాంగ్రెస్ పార్టీ మండల అధ్యక్షులు శీలం నర్సిరెడ్డి, కాంగ్రెస్ పార్టీ నాయకులు పొదిల హరినాథ్, మార్కెట్ కమిటీ చైర్మన్ బోళ్ల గంగారావు, సూతకాని జైపాల్, ఆర్గనైజింగ్ కమిటీ సభ్యులు వైరా ఎస్సై పుష్పాల రామారావు, నందిగామ మనోహర్ గూగులోతు రూప్లా నాయక్ తదితరులు పాల్గొన్నారు..

# తెలంగాణ రుచులకు రేవంత్ ఫిదా



**ఖమ్మం ప్రతినిధి ప్రజా జ్యోతి** అచ్చమైన తెలంగాణ ఇంటి వంటల రుచులు ఆత్మీయ ఆతిథ్యం సంప్రదాయ పరిమళం ఇవన్నీ కలిసిన ప్రత్యేక విందు ఖమ్మంలో జరిగింది. ఆదివారం ఖమ్మం జిల్లా పర్యటనకు వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి తెలంగాణ రెవెన్యూ,గృహ నిర్మాణం,సమాచార శాఖల మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి నివాసంలో ఘనమైన తెలంగాణ వంటకాల విందు ఏర్పాటు చేశారు.సీఎం ఫిదా మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి ఆహ్వానంతో ఏర్పాటు చేసిన ఈ విందులో స్వచ్ఛమైన తెలంగాణ రుచికి సీఎం రేవంత్ రెడ్డి ఫిదా అయ్యారు. భోజనం అదిరింది.ఆతిథ్యం మెరిసింది అన్నట్టుగా సాగిన ఈ విందులో తెలంగాణ నేటివిటీ ప్రతి వంటకంలో ఉట్టిపడింది. సీఎంతో పాటు డిప్యూటీ సీఎం, సహచర మంత్రులు, ఇతర ముఖ్యులు విందుకు హాజరయ్యారు. ఇది పక్కా తెలంగాణ ఇంటి వంట రుచి అని పేర్కొన్నారు. తెలంగాణ స్టైల్లో వండిన ఘాటైన నాటుకోడి పులుసు నోరూరించే రొయ్యల ఇగురు,చేపల కూర అదిరిపోయే మటన్ ఫ్రై ప్రత్యేక రుచితో చేసిన మటన్ కీమా రుచి చూసిన సీఎం వాటిని ఇష్టంగా ఆరగించారు.దాదాపుగా 17 రకాల నోరూరించే వంటకాలతో సీఎంకు రాజభోజనం వడ్డించారు.వంటింటిని పర్యవేక్షించిన మంత్రి సతీమణి మాధురి ఈ విందులో మంత్రి సతీమణి పొంగులేటి మాధురి ప్రతి వంటకం సంప్రదాయ రుచులు తగ్గకుండా ఉండేలా స్వయంగా పర్యవేక్షించి తయారు చేయించారు.మాంసాహారం శాఖాహారం రెండూ విశేషమే మాంసాహారంతో పాటు వేడివేడి జొన్న రొట్టెలు, రుచికరమైన వెజ్ పలావ్, క్యారెట్ కొబ్బరి ఇగురు,పచ్చిమిర్చి పచ్చడి వంటి శాఖాహార వంటకాలు కూడా సీఎంను విశేషంగా ఆకట్టుకున్నాయి.శాలువా సత్కారం హస్తకళా బహుమతి భోజనం అనంతరం ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డిని శాలువాతో సత్కరించి,హస్తకళా పెయింటింగ్‌ను మంత్రి పొంగులేటి శ్రీనివాస రెడ్డి దంపతులు, మంత్రి సోదరుడు పొంగులేటి ప్రసాద్ రెడ్డి బహూకరించారు.

# సీఎం సభకి తర్లిన వైరా మున్సిపాలిటీ ఏడవ వార్డు ప్రజలు



**ఖమ్మం వైరా: జనవరి 18 ప్రజా జ్యోతి** వైరా మున్సిపాలిటీ పరిధిలోని ఏడవ వార్డు నుండి ఆదివారం ఖమ్మంలో జరిగే సీఎం సభకి జనం తరలి వెళ్లారు. ఏడవ వార్డు కౌన్సిలర్ గా పోటీలో ఉన్న పణితి సైదులు నాయకత్వంలో యువకులు ఉత్సాహంగా బస్సులో బయలుదేరి వెళ్లారు. ఎమ్మెల్యే మాలోతు రాందాస్ నాయక్ వార్డుల వారీగా ఇన్చార్జిలకు జనాన్ని తరలించే బాధ్యతను అప్పగించారు బాధ్యులకు వాహనాలను సమకూర్చారు. ఈ నేపథ్యంలో ఎమ్మెల్యే ఆదేశాలతో పణితి సైదులు భారీగా జనన్ని సభకి తరలించారు.

# కల్లూరు లో ఘనంగా ఎన్టీఆర్ వర్ధంతి వేడుకలు

- **ముఖ్య అతిథులుగా ఎమ్మెల్యే మట్ట దంపతులు**

**కల్లూరు జనవరి 18 ప్రజా జ్యోతి** ఉమ్మడి ఆంధ్రప్రదేశ్ మాజీ ముఖ్యమంత్రి తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు 30 వ వర్ధంతి వేడుకలు కల్లూరు జాతీయ రహదారి మధిర రోడ్డు కూడలిలో ఖమ్మం జిల్లా తెలుగుదేశం పార్టీ హడక్ కమిటీ సభ్యులు జాస్తి శ్రీనివాసరావు మరియు ఎన్టీఆర్ అభిమానుల సమక్షంలో ఘనంగా నిర్వహించారు. ముఖ్య అతిథులుగా సత్తుపల్లి శాసనసభ్యులు మట్టా రాగమయి దయానంద్ విజయ్ కుమార్ పాల్గొని ఎన్టీఆర్ చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. జాస్తి శ్రీనివాసరావు మాట్లాడుతూ తెలుగుజాతి ఆత్మగౌరవాన్ని ప్రపంచవ్యాప్తంగా తెలియజేసిన విశ్వవిఖ్యాత నటసార్వభౌముడు తెలుగుదేశం పార్టీ వ్యవస్థాపకులు నందమూరి తారక రామారావు అన్నారు. తెలుగు ప్రజల దేవుడిగా పూజిస్తుండడం ఎన్టీఆర్ కి మాత్రమే దక్కిన అరుదైన గౌరవం అని తెలుగు జాతికి రాజకీయ ఓనమాలు నేర్పిన మహా నేత ఎన్టీఆర్ అన్నారు. ఈ సందర్భంగా కల్లూరు మండల ఎన్టీఆర్ అభిమానులు అన్ని పార్టీల నాయకులు సమావేశమై మహా నేత వర్ధంతిని జోహార్ ఎన్టీఆర్, జోహార్ ఎన్టీఆర్, అంటూ నినాదానాలతో ఘనంగా నిర్వహించడం సంతోషించదగ్గ విషయం అని అన్నారు. ఎన్టీఆర్ వర్ధంతికి హాజరైన ప్రతి కార్యకర్తకు అభిమానికి వ్యక్తిగతంగా కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో కల్లూరు ఏఎంసి చైర్మన్ భాగం నీరజ ప్రభాకర్, కాకర్ల రంగారావు, కట్ట గోపాలరావు, పోట్రు శ్రీనివాసరావు మండల నాయకులు అభిమానులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

